బీమా ప్రీమియం త్వరగా చెల్లించాలి

ప్రజాశక్తి-కాజులూరు

పంటలకు సంబంధించి రైతులు బీమా ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ కోరారు. ఈ సంవత్సరం పంటల బీమా పొందేందుకు వరి పంటకు ప్రతి రైతూ ఎకరాకు రూ.770 రైతు సేవా కేంద్రంలో, సిఎస్‌సి మీ సేవ కేంద్రంలో చెల్లించాలని, దీని ద్వారా పంట నష్టపోయినప్పుడు బీమా రూపంలో రైతుకు చెల్లిస్తామన్నారు. పంట రుణం పొందిన రైతులు సంబంధిత బ్యాంక్‌లో ప్రీమియం చెల్లించవచ్చని, పంట రుణం లేని రైతులు రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఆగస్టు 15వ తేదీ లోపల బీమా చెల్లించి వారి పంటకు భరోసా కల్పించుకోవాలన్నారు.

ఖరీఫ్‌కు వరుణ గండం

- ముఖం చేటేసిన వానలు
- బీళ్లను తలపిస్తోన్న పొలాలు
- అలస్యమవుతున్న నాట్లు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

వర్షాభావం, కాలువలకు సక్రమంగా అందని సాగునీరు వంటి కారణాలతో జిల్లాలో ఖరీఫ్ సాగుకు కష్టకాలం ఏర్పడింది. ఈ కాలంలో చెదురు మోదురు మినహా వర్షాలు పూర్తిగా మొహం చాటేయడంతో జిల్లాలోని పచ్చగా కళకళలాడాల్సిన పొలాలన్నీ బీడు భూములను తలపిస్తున్నాయి. దీంతో ఈఏడాది కూడా ఖరీఫ్ అలస్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికే దాదాపుగా 60 శాతానికి పైనే నాట్లు పూర్తి కావాల్సి ఉండగా 5 శాతం కూడా మించలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.


పిఠాపురం మండలం జల్లూరులో బీడు భూమిగా దర్శనమిస్తున్న పంట పొలాలు

జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది కూడా రైతులు ఖరీఫ్ పంటలను సాగు చేయనున్నారు. ఇందులో దాదాపు 2,25,750 ఎకరాల్లో వరిని సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. అయితే ఇప్పటి వరకూ 60 శాతం వరకూ వరి నాట్లు పడాల్సి ఉంది. కానీ అంచనాలకు భిన్నంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు కనిపిస్తున్నాయి. జూన్ మొదటి వారంలోనే సాగునీరు విడుదల చేసినప్పటికీ పూర్తిస్థాయిలో కాలువల ఆధునీకరణ జరగలేదు. ముఖ్యంగా ఏలేరు ఆయకట్టు క్రింద శివారు ప్రాంతాలకు దాదాపు 10 రోజులైనా నీరు అందని పరిస్థితి నెలకొంది. విడుదల చేసిన నీరు కూడా కొన్ని ప్రాంతాల్లో నారు పెంచేందుకు కూడా సరిపడని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కారణంగా తూర్పు, మధ్య డెల్టాలతో బాటు మెట్ట, ఏజెన్సీలలో వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది.

వర్షాలు లేక నారు వేయలేదు

తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు కాలువల ద్వారా కూడా నీరు రావడం లేదు. నారుమడి వేద్దామనుకున్నా పెట్టుబడి నష్టపోయే పరిస్థితి ఉంది. ఇప్పటికే ఖరీఫ్ ఆలస్యం అవుతున్న నేపథ్యంలో పంటలు పండుతాయో లేదో అని అనుమానంగా ఉంది.

- సిహెచ్. ధర్మరాజు, కౌలు రైతు, సామర్లకోట.

గతి తప్పుతున్న ఖరీఫ్

ఈ ఏడాది ఖరీఫ్ సీజను వెనకక్కు పోతోంది. అక్టోబరు, నవంబరులో వచ్చే తుపానుల బారిన పడకుండా తప్పించుకునేందుకు, మూడో పంట సాగుకు అనుకూలంగా ఉంటుందని ముందస్తుగా సాగు చేసుకోవాలని ఎప్పటి నుంచో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ ఉన్నారు. ఈ ఏడాది మాత్రం ఖరీఫ్ సాగు బాగా వెనుకబడింది. సాధారణంగా నీరు పుష్కలంగా వస్తేనే రైతులు సాగుకు సిద్ధమవుతుంటారు. వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించడం, జూన్ మొదటి వారంలో కాలువలకు నీరు విడుదల చేయడం వంటి సానుకూల అంశాల నేపథ్యంలో గతేడాది కాస్త ముందుగానే నారుమడులు సిద్ధం చేసుకున్నారు. శివారు ఆయకట్టుకు సకాలంలో నీరు రాకపోవడం, అధికారుల్లో కూడా నిర్లిప్తత నెలకొనడం వంటి కారణాలతో ఈ ఏడాది మాత్రం చాలా జాప్యం జరుగుతోంది. 5 నెలల పంట కాలం కావడం వల్ల ఇప్పటికే నాట్లు పూర్తయి ఉండి ఉంటే అక్టోబర్ నెలాఖరు నుంచి నవంబర్ 15 తేదీ మధ్యలో పంట చేతికి వచ్చే అవకాశం ఉంటుంది. ఇదే సమయంలో ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుపానులు సైతం వస్తాయి. ఫలితంగా జిల్లా రైతాంగం ముఖ్యంగా డెల్టా ప్రాంతంలో శివారు రైతులు పంటలను నష్టపోతుంటారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే రైతులు నాట్లు పూర్తి చేయాల్సి ఉంది. సెప్టెంబర్ రెండో వారం వరకూ కూడా నాట్లు పడే అవకాశం కనిపిస్తోంది. ఈ తరుణంలో రబీ కూడా బాగా ఆలస్యం కానుంది. దీనికి తోడు మూడవ పంటను సాగు చేసే అవకాశాన్ని రైతులు కోల్పోతారు.

వర్షపాతమూ లోటే

గతేడాదితో పోల్చుకుంటే వర్షపాతమూ లోటుగానే ఉంది. గతేడాది సుమారు 320 సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా దాదాపు 300 వరకూ నమోదయ్యింది. 20 శాతం లోటు కనిపించింది. ఈ ఏడాది జూన్‌లో కురవాల్సిన సాధారణ వర్షపాతం 120.9 మిల్లీమీటర్లు కాగా అతి తక్కువ మాత్రమే నమోదయ్యింది. ఈ నెలలో కూడా ఇప్పటి వరకు ఒక్క చినుకు వాన లేదు. ఈ సంవత్సరం వర్షాకాలం ముందుగానే ప్రారంభమై వేసవిలో సైతం వర్షాలు కురిశాయి. కానీ ఇప్పుడు పరిస్థితులు భిన్నంగా మారిపోయాయి. దీంతో వాతావరణం వేడెక్కి ప్రజలు ఇబ్బందులు పడడంతో పాటు వ్యవసాయ పరిస్థితులు నిరాశజనకంగా మారాయి. నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతటా విస్తరించినా వాటి కదలికలు బలహీనంగా ఉండడం, తేమ గాలులు లేకపోవడంతో ఎండ తీవ్రత పెరిగినట్లు వాతావరణ శాఖ చెబుతోంది. నైరుతి గాలులు బలంగా లేకపోవడం, బంగాళాఖాతంలో ఆవర్తనాలు, అల్పపీడనం ఏర్పడకపోవడంతో వాటికి అనుకూల పరిస్థితి లేకుండా పోయింది. అయితే ఈ నెల మూడో వారం నుంచి కొద్దిగా మార్పు వచ్చే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నారాయణ

డిసెంబర్ నాటికి టిడ్కో గృహాల అప్పగింత

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లాలో అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాలన్నటినీ వచ్చే డిసెంబరు నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలెక్టరేట్‌లో ఆయన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో తొలుత జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి గత సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను కమిటీకి వివరించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు పి-4 కార్యక్రమంలో చైతన్యవంతమైన భాగస్వామ్యం వహించాలని సూచించారు. జిల్లాలో 47 వేల మంది రైతులు 21,400 హెక్టార్లలో ప్రకతి వ్యవసాయం చేపటేలా ప్రోత్సహించామన్నారు. 69 వేల మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు జారీ చేసే లక్ష్యం చేపట్టి ఇప్పటి వరకూ 23,636 మందికి కార్డులు జారీ చేశామని, 1914 మంది రైతులు పంటరుణాలు పొందారని తెలిపారు. విద్యుత్ శాఖ సమీక్షలో జిల్లాలో పిఎం సూర్యఘర్ పథకం కింద ఇప్పటి వరకూ 6,218 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన 1,799 రూఫ్ టాప్ యూనిట్లు స్థాపన జరిగిందని తెలిపారు. ఏలేరు రిజర్వాయరులో తగినంత నిల్వలు లేని కారణంగా టైల్ ఎండ్ ప్రాంతాలకు నీరు చేరడం లేదని, ఆగష్టు 1 నుండి పురుషోత్తపట్నం, పుష్కర లిఫ్టల ద్వారా నీటిని ఏలేరు, పిబిసికి సరపరా చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్‌లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, ఎంఎల్‌సిలు కర్రి పద్మశ్రీ, పి.రాజశేఖరం, ఎంఎల్‌ఎలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, పంతం నానాజీ, వరుపుల సత్యప్రభ, జెసి రాహుల్ మీనా, మున్సిపల్ కమీషనర్ భావన, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. స్థానిక వరహాలయ్య పేట, చెరువుగట్టు వీధి, కాశీరాజు చెరువు కాలనీ, శోభా థియేటర్ తదితర ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేసి స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల విద్యుత్ వినియోగదారులకు కలిగే కష్టాలను వివరించారు. వీటిని వ్యతిరేకించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దారపురెడ్డి సత్యనారాయణ, నెక్కల నరసింహమూర్తి, రొంగల వీర్రాజు, సుబ్బలక్ష్మి, గరగపాటి పెంటయ్య, దారపు రెడ్డి కృష్ణ, డి.క్రాంతి కుమార్, సిరపరపు శ్రీనివాస్, చల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ట్రాఫిక్ సిఐ ఎన్.లక్ష్మీ రమేష్ పేర్కొన్నారు. స్థానిక జగన్నాథపురం రవీంద్రభారతి పాఠశాలలో ఇన్వెస్టిట్యూట్ సెర్మనీ ఘనంగా నిర్వహించారు. సిఐ రమేష్ నాయకత్వ లక్షణాలు, ప్రాముఖ్యత, విశిష్టత వివరించారు. విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అందజేశారు. చైర్మన్ ఎంఎస్.మణి మాట్లాడుతూ విద్యార్థి నాయకులు చిత్తశుద్ధి, అంకితభావం, నిబద్ధత కలిగి ఉండాలని సూచించారు. విద్యాసంస్థ నార్త్ జోన్ ఇన్‌ఛార్జి ఎస్.వెంకటేష్, సిజిఎం వసంత, ఎజిఎం వెంకటేష్ డిఐ ఉత్తమ్‌చంద్, హెచ్‌ఎం కె.అరుణ్, కుమార్ పాల్గొన్నారు.

భోగాపురంలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-పిఠాపురం

మండలంలోని భోగాపురంలో బుధవారం పొలం పిలిస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఎడిఎ పి.స్వాతి మాట్లాడుతూ రైతులు సార్వా నారుమడులలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. రైతులు వెదజల్లు పద్ధతిలో కూడా సార్వా సాగు చేపట్టాలని సూచించారు. బీజామృతం లేదా సుడోమోనాస్‌తో విత్తన శుద్ధి చేయడం ద్వారా వచ్చే తెగుళ్ల అరికట్టవచ్చన్నారు. బీజామృతం తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి వైవి.గంగాధర్ మాట్లాడుతూ రైతులకు వరిగట్ల మీద వేసుకోవడానికి కందులు 100 శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తామని తెలిపారు.

మృతి చెందిన సినీ తారలకు నివాళి

ప్రజాశక్తి- తాళ్లరేవు

ఇటీవల మృతి చెందిన సినీ నటుడు కోట శ్రీనివాసరావు, నటి బి.సరోజకు తాళ్లరేవులో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఎన్‌టిఆర్, ఎఎన్నార్, ఘంటసాల, మహానటి సావిత్రి కళావేదిక ఆధ్వర్యంలో బుధవారం నటుల సంస్మరణ సభ నిర్వహించారు. శ్రీనివాసరావు, సరోజ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేదిక అధ్యక్షులు ఉంగరాల వెంకటేశ్వరరావు, కామిశెట్టి వేణుగోపాల్, సలాది సత్యకృష్ణ, అత్తిలి బాబూరావు, టేకుమూడి ఈశ్వరరావు, కడలి ప్రకాశరావు, పేరూరి శ్రీనివాసరావు, విజయ్ కుమార్, తణుకు రాంబాబు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు గొల్లమూడి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కాకినాడ

ఉపాధ్యాయునిగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే ప్రజా సైన్స్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గొళ్ళమూడి నాగేశ్వరరావు చిరస్మరణీయుడని మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబూరావు కొనియాడారు. ఈ నెల 14న మరణించిన నాగేశ్వరరావుకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య భవన్‌లో ఘనంగా నివాళు లర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత డాక్టర్ మిడియం బాబూరావు, కరణం ప్రసాదరావు, దువ్వా శేషబాబ్జి, జి.బేబీరాణి తదితరులు నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ నాగేశ్వరరావు ఉపాధ్యాయునిగా యుటిఎఫ్ ఉద్యమంలో పని చేస్తూనే తన సేవలను మరింత విస్తత పరచడానికి ప్రజా సైన్స్ ఉద్యమాన్ని ఎంచుకుని ఒక దశలో అవిశ్రాంతంగా పని చేశారని కొనియాడారు. 1991లో అక్షర గోదావరి ఉద్యమంలో ఆచారి మాస్టారుతో కలిసి ఆయన చేసిన కృషి, అక్షర కళాయాత్ర జిల్లా కో ఆర్డినేటర్‌గా నిర్వహించిన బాధ్యత మరువలేమన్నారు. రిటైర్ అయిన తరువాత కాకినాడ నగర పాలక సంస్థలో సిపిఎం కార్పొరేటర్‌గా ప్రజాసేవ లో మన్ననలు పొందారన్నారు. కరణం ప్రసాదరావు, దువ్వ శేషబాబ్జీ, జి.బేబీరాణి, మల్లికార్జునరావు, సురేంద్ర మాట్లాడారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, కె.సత్తిరాజు, సిహెచ్. రాజ్ కుమార్, మలకా వెంకట రమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, అజయ్ కుమార్, రామకృష్ణ, కె.వీరబాబు, మేడిశెట్టి వెంకట రమణ, జి.అప్పారెడ్డి, కర్రి నాగేశ్వరరావు, జి.తాతారావు, వి.నవీన్, యు.సత్యనారాయణ, టి.రాణి, అనపర్తి ఏడుకొండలు పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న నాయకులు

బాలల పరిరక్షణ చట్టాలపై శిక్షణ

ప్రజాశక్తి-పిఠాపురం

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సిహెచ్‌కె.దుర్గాదేవి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ, వార్డు స్థాయి బాలల సంక్షేమ, పరిరక్షణ కమిటీ అధికారులకు బుధవారం బాలల పరిరక్షణ చట్టాలపై శిక్షణ ఇచ్చారు. ఎంపిడిఒ కె.స్వప్న మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత వార్డు, గ్రామస్థాయి కమిటీ అధికారులకు ఉందని, బాల్య వివాహాల గురించి విస్తత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలతో పాటు ప్రభుత్వం నుంచి పొందే అన్ని పథకాలూ రద్దు చేస్తారని తెలిపారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారులు సిహెచ్.వెంకట్రావు, శ్రీనివాసు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అని, అలా చేస్తే వారికి రూ.లక్ష జరిమానా, రెండేళ్ల జైలు శిక్ష, పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలల స్నేహ పూరిత కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెలా మొదటి, మూడో శుక్రవారం గ్రామ స్థాయిలో సమావేశాలను సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేయాలన్నారు. వార్డు అడ్మిన్ సెక్రటరీలు ఎవరు 18 సంవత్సరాలు నిండకుండా మ్యారేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇవ్వకూడదని, అలా ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి జాగరపు విజయ, బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి, కో ఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు రాంబాబు, చింతలరావు, ఏడుకొండలు, సూపర్‌వైజర్లు, పి.రాజేశ్వరి, కెఎస్.అరుణశ్రీ, బి.ప్రభావతి, డి.సుజాత పాల్గొన్నారు.

బాలల చట్టాలపై శిక్షణ ఇస్తున్న అధికారులు

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

నాగులాపల్లిలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ వడిశెట్టి గౌరీ రాజేశ్వరి నారాయణరెడ్డి తెలిపారు. నాగులాపల్లి శివాలయం సెంటర్ రైతు క్లబ్ వద్ద రాజమండ్రి గౌతమీ నేత్రాలయ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత కంటి ఆపరేషన్ చేయించడంతోపాటు అతి తక్కువ ధరలకే కళ్ళజోళు ఇస్తామన్నారు.

'భవిత' సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

భవిత కేంద్రం ద్వారా ప్రత్యేక అవసరాల బాలలకు అమలు చేస్తున్న సేవలను బాలల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని మోడల్ పాఠశాల హెచ్‌ఎం ఎ.రవళి అన్నారు. బుధవారం స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల బాలల తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ,చ గృహ ఆధారిత విద్య, ఎస్‌ఆర్‌కెవిఎం కిట్స్, విద్యార్థుల హాజరు, పాఠశాల, పరిసరాల పరిశుభ్రత, తల్లికి వందనం, సదరం సర్టిఫికేట్స్, ప్రత్యేక వివరాల సేకరణ, ట్రాన్స్‌పోర్ట్, ఎస్కార్ట్ అలవెన్స్ తదితర అంశాలపై చర్చించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సమావేశంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బి.అపర్ణ, భవిత ఉపాధ్యా యులు బి.దుర్గాప్రసాద్ రెడ్డి, బి.ఆనందరావు పాల్గొన్నారు.

22న ఎఐఎఫ్‌టియు మహాసభ

ప్రజాశక్తి-గొల్లప్రోలు

ఈ నెల 22న పిఠాపురంలో ఎఐఎఫ్‌టియు మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలోని జగనన్న కాలనీలో ప్రచారం. నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచే అంజిబాబు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడది కార్మికులు హక్కులను కాపాడుకునే విధంగా చైతన్యం చేసే క్రమంలో మహాసభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభలకు అరుణోదయ సాంస్కతిక సమాఖ్య చైర్‌పర్సన్ విమలక్క హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లేరు రాజబాబు, పి.రమేష్, కుడితి సతీష్, డొక్కులూరి సంగీత పాల్గొన్నారు.

వాణిజ్య పంటలకు ప్రభుత్వ సహకారం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వాణిజ్య పంటలను ప్రోత్సహించేందుకు రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందని మండల ఉద్యానవన శాఖ అధికారి కె.దివ్యశ్రీ తెలిపారు. పామాయిల్ రైతులకు నూరు శాతం రాయితీపై హెక్టార్‌కు 143 మొక్కలు ఉచితంగా ఇస్తారన్నారు. పామాయిల్ తోటలో అంతర పంటలుగా మొక్కజొన్న, మినుము బొప్పాయి, అరటి కూరగాయలు పంటలు సాగు చేసుకునేందుకు ఏటా రూ.5,250 చొప్పున నాలుగేళ్లకు రూ.21,000 రాయితీ ఇస్తారని తెలిపారు.

కార్టూ'నిజం'



ఆదిత్యలో ఎఐ అభినందన దినోత్సవం

ప్రజాశక్తి -కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కత్రిమ మేధ అభినందన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎఐ విస్టా-2025 కత్రిమ మేధ వేడుక నిర్వహించారు. ఈ సదస్సులో యువ మనస్సులను, టెక్ ఔత్సాహికులు, నైపుణ్యవంతులనును ఒకచోట చేర్చి కత్రిమ మేధస్సు, అభివద్ధి చెందుతున్న సాంకేతికతలలో పురోగతిని తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు తెలిపారు. జెఎన్టియు ప్రొఫెసర్ డాక్టర్ సుమలత మాట్లాడుతూ ఈ విధమైన సదస్సులు భావ వినిమయానికి ఉపయోగపడతాయని అన్నారు. ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎఐ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నలమిల్లి శేషారెడ్డి, కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి మూర్తి, ఐటి మేనేజర్ ఆర్.కార్తీక్, ఎఐ డీన్ సిద్ధార్థ రెడ్డి, కంప్యూటర్ సైన్స్ విభాగాతిపతి వివిఎస్ఎన్.కుమార్ పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న ఆదిత్య కళాశాలల సిబ్బంది

బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సత్కారం

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు 16 మంది ఇటీవల బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులను పాఠశాల హెచ్‌ఎం ఎన్.లక్ష్మీతులసి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు వెన్న శ్రీనివాసరావు 2021లో ఉత్తమ బోధనల ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, 2022లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాఠశాల ఇన్‌ఛార్జిగా కూడా పని చేసి ప్రజల మన్ననలు పొందారని ప్రశంసించారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వెన్న శ్రీనివాసరావు, బి.రామకృష్ణ, పి.రామకృష్ణ, పి.సత్యకుమారి, డిఎ.రాజశేఖర్, బి.స్వరూప, ఎ.సూరన్న దొర, కె.విద్యాలక్ష్మి, జి.నాగేశ్వరావు, ఎం.విజయలక్ష్మి, ఎం.గంగా భవాని, ఎంఆర్‌పి మనోహర్, జివి.పద్మ కుమారి, ఎస్‌కె రబ్బాని, సిహెచ్ వీరబాబును హెచ్‌ఎం ఘనంగా సన్మానించారు.



లయన్స్ ప్రతినిధులను అభినందిస్తున్న గిరిబాబు

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన రెడ్డి నాయుడు, గోళ్ల నాగేశ్వరరావును గిరిబాబు గురువారం ఘనంగా సత్కరించారు. గిరిబాబు మాట్లాడుతూ మండలంలో లయన్స్ క్లబ్ ద్వారా పేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిశెట్టి నాని, ముద్రగడ వీరేంద్ర, గుమ్ములూరి పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బైండోవర్ కేసుల నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని పేరవరం పరిధిలోని ఏటిగట్టు సమీపంలో నిర్మిస్తున్న పిరమిడ్ కేంద్రం నిర్మాణ పనులు చేయిస్తున్న కమిటీ సభ్యులు రెండు వర్గాలుగా విడిపోయారు. ఈ రెండు వర్గాలు తరచూ గొడవలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మా ఆధీనంలోని పనులు జరగాలంటూ ఒకరితోఒకరు గొడవలు పడి ఇరు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటున్నారు. దీనిపై ఇరు వర్గాల ఫిర్యాదుల మేరకు బుధవారం ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేసి ఆర్‌డిఒ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

బైకు ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

మల్లేపల్లిలో బుధవారం రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఒక వృద్ధుడు మరణించాడు. ముందు వెళ్తున్న బైకును వెనుక వస్తున్న బైకు ఢీకొనడంతో ముందుకు బైకుపై కుర్చున్న బొర్రంపాలెం గ్రామానికి చెందిన సేలం రామకష్ణ (53) రోడ్డుపై పడిపోయారు. తలకి తీవ్రగాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్క్మి శివనాగు తెలిపారు.

వ్యభిచారం కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలం నీలపల్లి జగనన్న కాలనీలో వ్యభిచారం జరుగుతోందన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్టు చేశారు. ఈ దాడుల్లో ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు పట్టుబడినట్టు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - రాజానగరం

స్థానిక జాతీయ రహదారి గ్లోబల్ గోదావరి విశ్వవిద్యాలయం ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జిజియు విశ్వవిద్యాలయం బస్సు గైట్ ఇంజనీరింగ్ కళాశాలకు వెళుతుండగా రావులపాలెం మండలం ఈతకోట నుంచి సంఖవరం ఎరువుల లోడుతో వెలుతున్న ట్రాక్టర్‌కు ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ పెనుమత్స హరీష్ (32) క్రింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ వెనుక చక్రం అతనిపైకి ఎక్కింది. తీవ్రగాయాలు కావడంతో ఆటోపై చికిత్స కోసం తీసుకుని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో మృతి చెందాడని ఎస్ఐ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

యువతి ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి - కడియం

కడియం గ్రామానికి చెందిన అక్కా చెల్లెళ్లు పంద్రిల్ల వీరనాగవల్లి, పంద్రిల్ల పద్మప్రియ మంగళవారం అదృశ్యం అయిన విషయం తెలిసిందే. అక్క ఆచూకీ కనుగొన్న పోలీసులు బుధవారం వైజాగ్ నుంచి కడియం తీసుకొచ్చారు. చెల్లి మహబూబ్ నగర్‌లో ఉన్నట్లు గుర్తించినా ఆమె ఆచూకీ లభ్యం కావాల్సి ఉంది. ఇద్దరి అదృశ్యం వెనుక ఇన్‌స్టాగ్రామ్ వ్యవహారం ఉన్నట్టు తెలుస్తోంది.

అమరజీవి స్మృతి వనంపై హర్షం

జగ్గంపేట : అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడారు. రాజధానిలో పొట్టి శ్రీరాములు ట్రస్ట్‌కు 6 ఎకరాల 80 సెంట్ల స్థలం కేటాయించి 58 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పి స్మృతివనం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలిపారు. బి.నూకబాబు, కంచర్ల శ్రీనివాస్, కంచర్ల బాబు, కొత్త నాగపండు, వి.రాధాకృష్ణరావు, కె.రాము ఉన్నారు.

బాలికలకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి- పెద్దాపురం

స్థానిక పద్మనాభ కాలనీలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం సిఐ విజయ శంకర్ ఆధ్వర్యంలో బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలికల సంరక్షణ, రోడ్డు భద్రత, బాలికల చట్టాలు, తదితర అంశాలపై అర్థమయ్యే రీతిలో వివరించి అవగాహన కల్పించారు.

పులిమేరు సొసైటీ అధ్యక్షునిగా బాబు

ప్రజాశక్తి - పెద్దాపురం

పులిమేరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రీమెన్ కమిటీ చైర్మన్‌గా ప్రస్తుత డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా గోపు వల్లయ్య, బందా వెంకటరావు నియమితులయ్యారు.

ఉన్నత పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి -కరప

కరప హైస్కూల్లో బుధవారం జల శక్తి మినిస్ట్రీస్ సభ్యులు తనిఖీలు చేసినట్టు పాఠశాల హెచ్ఎం ఎన్. రాజేశ్వరి తెలిపారు. జల శక్తి మినిస్ట్రీస్ సభ్యులు బాత్రూంలు క్లీనింగ్, హ్యాండ్ వాష్ సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఇఒపిఆర్‌డి సలాది శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి యు.నిర్మలాదేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిఎసిఎస్ అధ్యక్షునిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి- సామర్లకోట

శ్రీనివాసరావు

సామర్లకోట ప్రాథమిక సొసైటీ అధ్యక్షునిగా పైన్నీ శ్రీనివాసరావు రెండోసారి నియమితులయ్యారు. సభ్యులుగా ఆధపురెడ్డి కృష్ణారావు, తుమ్మల శ్రీనివాసరావు నియమితులయ్యారు. శ్రీనివాసరావు 2013 నుండి 19 వరకు సొసైటీ అధ్యక్షునిగా పనిచేశారు. 2014లో రూ.10 లక్షలతో ఆయన తండ్రి వెంకటరావు సొంత ఖర్చుతో సామర్లకోట సొసైటీ భవనం నిర్మించారు. శ్రీనివాసరావును పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, టిడిపి యువ నాయకుడు నిమ్మకాయల రంగనాగ్, పట్టణ టిడిపి నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే బాబు, బలుసు వాసు, యార్లగడ్డ చిన్ని, గోలి సత్తిరాజు తదితరులు అభినందించారు.

చలివేంద్రానికి వాటర్ ఫిల్టర్ అందజేత

ప్రజాశక్తి - జగ్గంపేట

కాట్రావులపల్లిలో నిర్వహిస్తున్న అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం చలివేంద్రానికి నెక్కంటి సీ ఫుడ్ సంస్థ కూలింగ్ వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు. కూలింగ్ వాటర్ ఫిల్టర్‌ను బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి ఏలూరి గణేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి నాయకులు ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు, రైతులు, ప్రయాణికులు దాహార్తిని తీర్చేందుకు ఉపయోగకరంగా ఉంటుందని నెక్కంటి సంస్థ అడ్మిన్ మేనేజర్ ఉండవల్లి గోపిచంద్ దృష్టికి తీసుకెళ్లగా రూ.50 వేల విలువైన కూలింగ్ వాటర్ ఫిల్టర్ మిషన్ అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య, నీటి సంఘం అధ్యక్షుడు కంటే రామారావు, యడ్లపల్లి రమేష్, చంద్రమౌళి పాపయ్య శాస్త్రి, నెక్కంటి రమేష్, వెన్నా వీరబాబు, దమరసింగు మధు, కోరుకొండ సూర్య సత్తిబాబు, మద్దూరి శ్రీను, సిరిపురపు వీరబాబు, కొండేటి మల్లేశ్వరరావు, పప్పు గణేష్, గారపాటి యేసురాజు, తమ్మన దత్తు, శివకోటి వెంకటరావు, తోట రాంబాబు, చంద్రమౌళి సత్య ప్రసాద్, పోలినాటి ఎజ్రాశాస్త్రి, పెంటపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల పాలనతో సమగ్రాభివృద్ధి

ప్రజాశక్తి - సామర్లకోట

మహిళలు పాలకులైతే గ్రామాలు సమగ్ర అభివృద్ధిని సాధిస్తాయని విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ కెఎన్‌వి.ప్రసాద్ అన్నారు. పాలనాంశాలపై ఉమ్మడి జిల్లాలోని మహిళా ఎంపిపిలు, జెడ్‌పిటిసిలకు 'మార్పు ద్వారా విజేతలు' పేరిట మూడు రోజుల శిక్షణ బుధవారం ముగిసింది. ఈ శిక్షణతో పాలన నైపుణ్యాలు మెరుగు పర్చుకున్నామని తెలిపారు. శిక్షణలో పాల్గొన్న వారికి శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ ప్రసాదరావు ప్రత్యేక సర్టిఫికెట్లను అందజేశారు. ముగింపు సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ రమణ, డిడివో శ్రీనివాసరావు, ఎంపీడీఓ లు సుశీల, శర్మ పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతిని ఎంచుకోవాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

పంట కాలం ఆలస్యమైనప్పుడు దుక్కిచేసిన పొలంలో నేరుగా వరిని పద్ధతిని ఎంచుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి.శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండలంలోని రాజపూడి, జె.కొత్తూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ పాల్గొని మాట్లాడుతూ నాట్లు వేసే పద్ధతి కాకుండా వెదజల్లితే 25 రోజులు పంట కాలం కలిసివస్తుందన్నారు. తక్కువ కాల పరిమితి రకాలు, సన్న రకాలు ఎంచుకొని సాగుచేస్తే వ్యవసాయము లాభసాటిగా పంట నష్టాన్ని నివారించవచ్చన్నారు. రైతులకు కంది, మినుము విత్తనాలు మినీ కిట్లు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.

బిఎల్‌ఒలకు ఓటర్ లిస్ట్‌పై శిక్షణ

శిక్షణలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారులు

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ శ్రీరమణి అధ్యక్షతన బుధవారం పెద్దాపురం నియోజకవర్గ పరిధిలోని 101 నుండి 150 వరకు పోలింగ్ బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ కె.కాంతారావు బిఎల్‌ఒలకు బాధ్యతలు, ఓటర్ నమోదు, ఓటర్ తొలగింపు, సవరణ, వలస ఓటర్ల సమాచారం అప్‌డేట్ విధానాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.

తాళ్లరేవు ఎన్నికల బూత్ స్థాయి అధికారులకు తహశీల్దార్ పి.త్రినాథరావు, డిప్యూటీ తహశీల్దార్ సూరిబాబు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం శిక్షణ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండు రోజులు పాటు ఈ శిక్షణ ఉంటుందని తహశీల్దారు తెలిపారు. మొదటిరోజు 40 మంది అధికారులకు విఆర్ఒ కె.బాలాజీ శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధివిధానాలు, ఫారంల పరిశీలన వంటి అంశాలను ఆయన వివరించారు. ఎన్నికల నిర్వహణతో పాటు ఎన్నికల నియమావళి కూడా బూత్ స్థాయి అధికారులకు తెలియజేసేందుకు ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ కాదా వల్లి జయలక్ష్మి, ఎంఎస్ఒ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విధులను సక్రమంగా నిర్వర్తించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం బిఎల్‌ఒలు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని తహశీల్దార్ జెవిఆర్ రమేష్ సూచించారు. బుధవారం మండలంలోని బూత్ లెవెల్ అధికారులకు మండల పరిషత్ కార్యాలయం వద్ద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తుందని, మీ బూత్‌లలో ఉన్న ఓటర్ల మార్పులు చేర్పులు చేసుకోవాలన్నారు. చనిపోయిన ఓట్లు తీయాలనుకుంటే డెత్ సర్టిఫికెట్ ఆధారంగా చేసుకుంటూ విఆర్‌ఒకు తెలియజేస్తూ తీయాలన్నారు. పాఠశాలల పేర్లు మార్పు జరిగాయని వాటిని కూడా సరిచేయాలన్నారు. తదుపరి శిక్షణ పూర్తి చేసుకున్నవారికి సర్టిఫికెట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి, జగ్గంపేట ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు కెపిపి.సాయికిరణ్, నాగేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

ప్రజాశక్తి-కాకినాడ

మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కరించుకోవచ్చని 3వ అడిషనల్ జిల్లా జడ్జి జస్టిస్ కె.మోతిలాల్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు కాకినాడ న్యాయ సేవాధికారి సంస్థ, కోర్టు కాంప్లెక్స్ ఆధ్వర్యంలో జాతీయ మధ్యవర్తిత్వంతో రాజీ పడదగ్గ కేసుల అవగాహన ర్యాలీని బుధవారం జిల్లా జడ్జి ప్రారంభించారు. కోర్టు కాంప్లెక్స్ నుంచి జిజిహెచ్ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు వన్ కే రన్ చేపట్టి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వంతో కక్షిదారులకు సత్వర న్యాయం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, పోలీసులు పాల్గొన్నారు. కాకినాడ మూడోదనపు జిల్లా జడ్జి ఆనంది, ఒకటవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ బీరా శ్రీనివాస్, రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.విజయబాబు పాల్గొన్నారు.

THE COURT OF THE HON'BLE VII ADDL DISTRICT & SESSIONS JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, PEDDAPURAM
E.A.No.350/2024, E.P.No.17/2023 in M.V.O.P.No. 88/2013

Between :
1) Medi Narsamma, W/o. (late) Gopal, aged 41 yrs, Occ. Coolie, R/o. Bogaram Village, Ramannapet Mandal, Nalgonda District.
2) Medi Balamma, W/o. (late) Maraiah, Aged 69 Yrs, Occ. Nil, R/o. Bogaram Village, Ramannapet Mandal, Nalgonda District. ..Petitioners/D.HRS.
and
1) Rayudu Suresh, S/o. Narayana Rao, Age 31 years, Occupation: Car Driver, R/o. Patolla Village, Thallarevu Mandal, E.G.Dt.,
2) Angiri Laxmi Siva Kumari, W/o. Bala Krishna, Aged Major, R/o. A. Mallavaram, LL.Palem Post, Routhalapudi Mandal, E.G.Dt., ...Respondents/J.DRS

పై నెంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్/ J.Dr అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా అందుకొనుటలేదు. కావున మీ హాజరు నిమిత్తం **ది. 30-07-2025వ** సంవత్సరం తేదీకి మీకు ఈ నోటీసు పేపరు ప్రకటన ద్వారా కోర్టువారు ఆర్డరు చేసియున్నారు. కావున సదరు తేదీన **ఉదయం గం. 10-30 ని॥లకు** కోర్టువారి ముందు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

K. LAKSHMI NARAYANA,
Advocate
Kakinada, Cell: 95505 46466

మోడీ విధానాలతో దేశానికి ప్రమాదం

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న మతోన్మాద విధానాల వల్ల రాజ్యాంగం ప్రమాదంలో పడిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ విమర్శించారు. బుధవారం సిపిఐ జిల్లా ద్వితీయ మహాసభల్లో భాగంగా స్థానిక నీలమ్మ చెరువుగట్టు వద్ద బహిరంగ సభ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ అధ్యక్షతన నిర్వహించారు. ప్రభాకర్ మాట్లాడుతూ ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే మొట్టమొదటి అబద్ధాలు కోరు అని అదేవిధంగా రాష్ట్రంలో చంద్రబాబు మరో అబద్ధాలు కోరు అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తానని చెప్పి నాలుగు గోడల మధ్యనే ప్రశ్నించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి దుర్గా భవాని, తాటిపాక మధు, తోకల ప్రసాద్, కిర్ల కృష్ణారావు, శ్రీనివాసరావు, పిఎస్.నారాయణ, టి.అన్నవరం పప్పు ఆదినారాయణ ప్రసంగించారు. బహిరంగ సభ అనంతరం భారీ ప్రదర్శన నిర్వహించారు.

పోస్టల్ ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా సురేంద్ర

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్ర తపాల ఉద్యోగుల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అడ్డగర్ల సురేంద్రనాథ్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. సురేంద్రనాథ్ కాంద్రకోట బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌గా పని చేస్తున్నారు. రెండు రోజులపాటు నంద్యాలలో నిర్వహించిన రాష్ట్ర గ్రామీణ తపాలా ఉద్యోగుల మహాసభలో కేంద్ర సంఘం నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కషి చేస్తానని తెలిపారు.

పాఠశాలల వద్ద డ్రోన్స్‌తో నిఘా

ప్రజాశక్తి - జగ్గంపేట

సర్కిల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల వద్ద రోజూ ఉదయం, సాయంత్రం డ్రోన్స్‌తో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండలంలోని రాజపూడి హైస్కూల్ వద్ద డ్రోన్ కెమేరాలతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ కెమెరా ద్వారా అనుమానిత వ్యక్తులను గుర్తిస్తామని, విద్యార్థులలో భద్రతా భావాన్ని పెంపొందించి శాంతి భద్రతల పర్యవేక్షణకు ఉపయోగపడుతుందని తెలిపారు.

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, నడిపల్లి గ్రామ కాపరస్తురాలు యీడుపుగంటి మనోహరం, భర్త: (లేటు) ప్రకాశరావు అను నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు నిడదవోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ నడిపల్లి గ్రామానికి చెందిన భూమి **దస్తావేజు నెంబర్ - 1142/1988, 2996/1980** గల డాక్యుమెంట్లు తీసుకొని జులై 13వ తేదీన జిరాక్స్ తీయించుకొను నిమిత్తం పెరవలి బ్యాంక్ నుండి తీసుకుని వస్తుండగా దారి మార్గమధ్యలో పడిపోయినవి దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్:
యీడుపుగంటి మనోహరం
భర్త: (లేటు) ప్రకాశరావు, నడిపల్లి గ్రామం
పెరవలి మండలం
తూర్పుగోదావరి జిల్లా
ఫోన్ నెం - 9491718174

సర్టిఫికెట్ పడిపోయినది

ది. 10-07-2025న కదలి శివ గణేష్, తండ్రి: వెంకటేశ్వరరావు, ముమ్మిడివరం మండలం, ఠానేలంక పంచాయతికి చెందిన నేను 2016లో 10వ తరగతి పూర్తి చేసియున్నను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము మోటారు సైకిల్‌పై ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి మార్క్ లిస్ట్ ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయినది. వెంటనే మార్కుల లిస్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: **కదలి శివ గణేష్,**
తండ్రి: వెంకటేశ్వరరావు, డోర్ నెంబర్: 4-2,
రామాలయం వద్ద, ఠానేలంక, ముమ్మిడివరం మండలం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.70937 32177

ఉపాధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అన్ని పనులూ వేగవంతంగా పూర్తి చేయాలని ఉపాధి హామీ పథకం ఎపిడి భాను ప్రకాష్ ఆదేశించారు. బుధవారం స్థానిక గ్రామీణ ఉపాధి కార్యాలయంలో ఎపిఒ సుధీర్ అధ్యక్షతన ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో గ్రామాల వారీగా ఆయన పనులను సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యాన మొక్కలు నాటే పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. రైతుల పొలాల్లో ఇంకుడు గుంటలు తవ్వకాలు పూర్తి చేయాలన్నారు. ఈ పనులను ఉపాధి హామీ పథకం మండల అధికారులు పర్యవేక్షించాలన్నారు.

పేరు మార్పు

నేను, షేక్ కరిమున్నీసా బేగం, W/o మొహమ్మద్ షంషుద్దీన్ గతంలో మొహమ్మద్ కరిమున్నీసా అని పిలిచేవారు, R/o. D.No.70-2-148, FCI కాలనీ, రామనయ్యపేట, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533003, ఇప్పుడు నా పేరును మొహమ్మద్ కరిమున్నీసా నుండి షేక్ కరిమున్నీసా బేగం గా మార్చుకున్నాను. కాబట్టి నేను అన్ని ప్రయోజనాలను కోసం షేక్ కరిమున్నీసా బేగం అని పిలువబడతాను.

PUBLICATION
In the Court of the Hon'ble Civil Judge (Senior Division) Amalapuram
O.S. No. 65 of 2018

Between:
Nalla Srinivasa Rao ***...Plaintiff***
Vs
1. Baluvu Santha Kumari, W/o. Haribabu, Near Degree College, Amalapuram.
2. Appana Kusuma, W/o. late Satya Trinadha Rao, D.No. 11-5-245, Pathel Nagar, D.No. 1-242/5, Rayudupalem, Ramanayyapeta, Kakinada Rural. ***...Defendants 5 & 7***

The above named plaintiff has instituted the above suit for recovery of the suit amount against you, and the same stands posted to **06-08-2025 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By the orders of the Hon'ble Court)
D.V.V.S.MURTHY
Amalapuram Advocate, Amalapuram
Dt. 13-07-2025 Cell: 9848344577

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
C.I.P. No. 10/2025

Between:
పిటీషనర్లు:
1. కోళ్ళ రామమోహనరావు
2. అడబాల శ్రీనివాసరావు

రెస్పాండెంట్లు:
1. ఆకుల రాజలింగేశ్వరరావు, S/o. ధర్మారావు, హిందువు, వయస్సు 47 సం॥లు, డో.నెం. 2-95, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.
2. ఆకుల వెంకటలక్ష్మి, W/o. రాజలింగేశ్వరరావు, హిందువు, గృహిణి, వయస్సు 55 సం॥లు, డో.నెం. 1-94, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.

యిందలి పిటీషనర్లు అయిన 1. కోళ్ళ రామమోహనరావు, 2. అడబాల శ్రీనివాసరావు వారి బాకీదారు అయిన 1వ రెస్పాండెంట్ ఆకుల రాజలింగేశ్వరరావు, 2వ రెస్పాండెంట్ అయిన ఆకుల వెంకటలక్ష్మితో లాలూచీగా బాకీదారు తాలూకు ఉప్పలగుప్తం మండలం గోపవరం పంచాయతీ చెందిన రి.స. నెం. 35 రు, జిరాయితీ మెరక య. 1-28 సెంట్లులో తూర్పు వైపు య. 0.78 సెంట్లు భూమిని 2వ రెస్పాండెంట్ పేర క్రియ దస్తావేజు సృష్టించినందున సదరు దస్తావేజు అమలు జరుగనేరదు. అట్టి చర్య వల్ల 1, 2 రెస్పాండెంట్లు దివాలాకోరులుగా నిర్ధారణ చేయుచూ సదరు దస్తావేజు తాలూకు ఆస్తిని అఫీషియల్ రిసీవరు గార్కి అప్పగించి నిజమైన బాకీదారులు అందరికీ అందుబాటులో వుంచమని కోరుచూ పై కోర్టులో పిటీషనరు దాఖలు చేయబడినందున ఇందుకు యింకను బాకీదార్లు వున్నను, యిందుకు ఆక్షేపణలు ఉన్నను **ది. 04-8-2025 సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టుకు హాజరయి తెలుపుకొనవలసినదిగా యావన్మందికి యీ ప్రకటన మూలముగా కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము తెలియజేయడమయినది.

డి.వి.వి.ఎస్.మూర్తి
పిటీషనర్లు తరపు అడ్వకేటు
అమలాపురం అమలాపురం
ది.12-7-2025 సెల్: 9848344577

పలుచోట్ల సుపరిపాలనలో తొలి అడుగు

పలుచోట్ల బుధవారం కూటమి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

పిఠాపురం పట్టణాభివృద్ధి, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ పట్టణంలోని టిడిపి కార్యాలయం నుంచి ర్యాలీగా 10వ వార్డు మిరపకాయల వీధిలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో కరపత్రాలు పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన పలు అభివద్ధి కార్యకలపాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ వర్మ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, గిరీష్ వర్మ, వార్డ్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ పాల్గొన్నారు.

గండేపల్లి మండలం యర్రంపాలెంలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ప్రతి ఇంటికీ తిరిగి ప్రభుత్వం అభివద్ధి, చేపట్టిన పథకాల గురించి వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. ఎస్‌విఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కుంచే రామకృష్ణ, సుంకవిల్లి రాజు, గ్రామ సర్పంచ్ ముత్యాల దుర్గారావు, ఉండవిల్లి చందు, పోసిన బాబూరావు, ముత్యాల భాస్కరరావు, బిక్కిన వీర వెంకటరావు, ముత్యాల వీరభద్రరావు, పెదపాటి శుభకర్, ముత్యాల రాంబాబు, పాలకుర్తి సత్తిబాబు, ముత్యాల గంగారావు, ఈజీ నలక్ష్మణరావు పాల్గొన్నారు.

పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు 20, 22 వార్డులలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నిమ్మకాయల రంగనాగ్, గడ్డం పెదకాపు, మహమ్మద్ ఆరిఫ్ అలీ, కురందాసు గణేష్, కాకినాడ రామారావు, చందు, యాళ్ల వీరబాబు, కొరుపూరి రాజు, గోకేడ భార్గవ్, పిల్లా పెద్దకాపు పాల్గొన్నారు.

కాజులూరు మండల కేంద్రంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమానికి సమపాళ్లలో ప్రాధాన్యత నిస్తున్నామని అన్నారు. చవ్వాకుల నారాయణమూర్తి, మేడిశెట్టి పెద్ద, రెడ్డి శేషారావు, యాళ్ల వెంకటరమణ, యాళ్ల కృష్ణారావు, పోతు జ్యోతి కుమార్, కృష్ణ చైతన్య, పేపకాయల నారాయణరావు పాల్గొన్నారు.

కాజులూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి సుభాష్, ఎంపీ హరీష్

పిఠాపురంలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ

కాకినాడ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉన్నారని కాకినాడ సిటీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 46 డివిజన్, సాయంత్రం 30వ డివిజన్‌లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో గ్రంధి నారాయణరావు (బాబ్జి), బచ్చు శేఖర్, పిన్నమరెడ్డి బుజ్జి, అమన్ జైన్, దంగేటి సతీష్, పంది లక్ష్మి, కొండపాణి సాయి భరత్, వెత్సా మురళి, తోట శ్రీనివాసరావు, పాబోలు పున్నయ్య, చిన్న గంధం సురేష్, గోకవాడ రామకష్ణ, కోరుపూడి సుబ్రహ్మణ్యం, తలారి వెంకటలక్ష్మి, అద్దేపల్లి గంగరాజు, కొల్లి అపరంజి, పెద్దిరెడ్డి సుబ్రహ్మణ్యం, మనోరమ, కానమూరు వైకుంఠరావు పాల్గొన్నారు.

తుని ఎస్.అన్నవరంలో ప్రభుత్వ విప్, తుని ఎంఎల్ఎ యనమల దివ్య బుధవారం సుపరిపాలన కార్యక్రమంలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి ఏడాది కూటమి పాలనపై ప్రజలతో నేరుగా మాట్లాడి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదో అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంఎల్ఎ రాజా అశోక్ బాబు, తుని పట్టణ అధ్యక్షుడు చింతమనేని అబ్బాయి, పోలిశెట్టి రామలింగేశ్వరరావు, కుసుమంచి శోభారాణి, యనమల రాజేష్, ఇన్నిగంట సత్యనారాయణ, బొప్పన రాము, సోడిశెట్టి గణేష్ పాల్గొన్నారు.

PUBLICATION
In the Court of the Hon'ble Civil Judge (Junior Division) Amalapuram
O.S. No. 61 of 2020

Between:
Bank of Baroda, Amalapuram Branch, Rep. by its Chief Manager cum GPA ***...Plaintiff***
Vs
Kollati Bharath Kumar, S/o. Swamy, D.No. 8-182, Near Vinayaka Temple, Vetlapalem, Katrenikona Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist., ***...2nd Defendant***

The above named plaintiff has instituted the above suit for recovery of the suit amount against you, and the same stands posted to **11-08-2025 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By the orders of the Hon'ble Court)
D.V.V.S.MURTHY
Amalapuram Advocate, Amalapuram
Dt. 13-07-2025 Cell: 9848344577

In the Court of the Principal District Judge, East Godavari at Rajamahendravaram
NOTICE INVITING TENDERS

Tenders are invited to award AMC for Cleaning of Washrooms using modern techniques across various Courts within the erstwhile East Godavari District requiring Manpower of 34 persons.

Hence, interested agencies having adequate experience in the relevant field are requested to submit sealed tenders to the undersigned. For further details visit the official web portal at https://eastgodavari.dcourts.gov.in/

Last Date for Submission of Tenders is 25-07-2025

Sd/- **SUNITHA GANDHAM**
PRINCIPAL DISTRICT JUDGE

Tenders should reach to
The Principal District Judge, East Godavari at Rajamahendravaram

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
C.I.P. No. 7/2025

Between:
పిటీషనర్లు:
1. పాలగుమ్మి అప్పారావు
2. ఆకుల శ్రీనివాసరావు
3. అరిగిల శ్రీనివాసరావు

రెస్పాండెంట్లు:
1. ఆకుల రాజలింగేశ్వరరావు, S/o. ధర్మారావు, హిందువు, వయస్సు 47 సం॥లు, డో.నెం. 2-95, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.
2. ఆకుల వెంకటలక్ష్మి, W/o. రాజలింగేశ్వరరావు, హిందువు, గృహిణి, వయస్సు 55 సం॥లు, డో.నెం. 1-94, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.

యిందలి పిటీషనర్లు అయిన 1. పాలగుమ్మి అప్పారావు, 2. ఆకుల శ్రీనివాసరావు, 3. అరిగిల శ్రీనివాసరావు వారి బాకీదారు అయిన 1వ రెస్పాండెంట్ ఆకుల రాజలింగేశ్వరరావు, 2వ రెస్పాండెంట్ అయిన ఆకుల వెంకటలక్ష్మితో లాలూచీగా బాకీదారు తాలూకు ఉప్పలగుప్తం మండలం గోపవరం పంచాయతీ చెందిన రి.స. నెం. 35 రు, జిరాయితీ మెరక య. 1-28 సెంట్లులో తూర్పు వైపు య. 0.78 సెంట్లు భూమిని 2వ రెస్పాండెంట్ పేర క్రియ దస్తావేజు సృష్టించినందున సదరు దస్తావేజు అమలు జరుగనేరదు. అట్టి చర్య వల్ల 1, 2 రెస్పాండెంట్లు దివాలాకోరులుగా నిర్ధారణ చేయుచూ సదరు దస్తావేజు తాలూకు ఆస్తిని అఫీషియల్ రిసీవరు గార్కి అప్పగించి నిజమైన బాకీదారులు అందరికీ అందుబాటులో వుంచమని కోరుచూ పై కోర్టులో పిటీషనరు దాఖలు చేయబడినందున ఇందుకు యింకను బాకీదార్లు వున్నను, యిందుకు ఆక్షేపణలు ఉన్నను **ది. 20-8-2025 సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టుకు హాజరయి తెలుపుకొనవలసినదిగా యావన్మందికి యీ ప్రకటన మూలముగా కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము తెలియజేయడమయినది.

డి.వి.వి.ఎస్.మూర్తి
పిటీషనర్లు తరపు అడ్వకేటు
అమలాపురం అమలాపురం
ది.12-7-2025 సెల్: 9848344577